CS (Main) Exam 2019

SDF-B-TLG

తెలుగు / TELUGU

పేపరు II / Paper II

(సాహిత్యం) / (LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు *Time Allowed : **Three** Hours*	గరిష్ట మార్కులు : **250** *Maximum Marks : **250***

ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింది పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటికైనా** ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరున క్రమంలో రానిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టి వేయక పోతే పాక్షికంగా రానిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

The number of marks carried by a question / part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. ఈ క్రింది పద్య భాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి : *10×5=50*

(a) ఈ క్రింది పద్యంలో మహాకవి ప్రసిద్ధ కవితాగుణాలు మూడింటిని ఆవిష్కరించండి :

నరవర ! నీ ప్రసాదమున నా కుదయించిన నందనున్ మహీ
గురుతర యౌవరాజ్యమునకున్ దయతో నభిషిక్కుఁ జేయఁగా
వరము ప్రసన్నబుద్ధి ననవద్యముగా దయసేయు నెమ్మితో
నిరుపమకీర్తి ! య ట్లయిన వీకును నాకును సంగమం బగున్. *10*

(b) కావ్యశిల్పంలోని అర్థప్రౌఢిని ఈ పద్యముఖంగా వివరించండి :

తుది రాజ్యమ్ము సగమ్ము గొ:, మ్మటవియందుం, బేరు వంచించియుం,
బదు మూఁడేడులు నీవునుం దిరిగిరాఁ బాలీకపోవచ్చునే ?
యది గాదేఁ దెగి బంటవై యఱుము మాయల్ వన్ను నేర్పింకఁ జె
ల్లదుసూ నీ కని యా సుయోధనుని యుల్లం బుచ్చిపోనాడుమీ ! *10*

(c) రసౌచిత్యదృష్టితో ఈ క్రింది పద్యంలోని తాత్త్వికతను సమన్వయించండి :

స్థూలదృష్టి వీక్షించినఁ దోఁపకుండు
సూక్ష్మదృష్టి వీక్షించినఁ జూడ్కి కందుఁ
గాన శివభక్తిధర్మం బగాధమహిమ
కానవచ్చినయ ట్లుండుఁ గానరాదు. *10*

(d) ఈ క్రింది పద్యంలోని భావధ్వనివిశేషాలను సమీక్షించండి :

ఈ దేహంబునఁ బూర్వదేహములయం దేనిన్ వ్రతధ్యానదా
నాదిప్రోద్భవ మేమియేమి గల దాయాపుణ్యమీ వర్షపీ
డా దోషంబును మత్పతిం బొరయకుండన్ మానుపున్ గాత:, నే
నౌదుం గావుతఁ దన్నిమిత్తపతిపాపాక్రాంతికిన్ బాత్రమన్. *10*

(e) ఈ పద్యంలోని అలంకారవైభవాన్ని వర్ణ్యాంశానికి ఉద్దీపకంగా నిరూపించండి :

కవిగురుబుధమిత్రాదులు
వివిధార్చనల నమరపురి వెలయుదు రెలమిన్
గవి గురు బుధమిత్రాదులు
వివిధార్చనల నమరఁ బురి వెలయుదు రెలమిన్. *10*

Optional Province · optionalprovince.com

Q2. (a) సుగాత్రీ శాలీనుల పేర్లు కథా సంవిధానానికి ఏ విధంగా సార్థకతను చేకూర్చినదీ విశదీకరించండి. *20*

(b) శకుంతలా దుష్యంతుల ఆఖ్యానకం స్వయం సమగ్రమైన కార్యం వలె రూపొందిన తీరును అనుశీలించండి. *20*

(c) వ్యాజస్తుతి ఆంధ్ర నాయక శతకంలో పరాకాష్ఠస్థితిని పొందటాన్ని నిరూపించండి. *10*

Q3. (a) శ్రీ కృష్ణుని రాయబారం సన్నివేశంలోని భారత రాజకీయాదర్శాలను సమీక్షించండి. *20*

(b) గుణనిధి వ్యక్తిత్వ చిత్రణలో శ్రీనాథుని మనోవైజ్ఞానిక దార్శనికతను ఆవిష్కరించండి. *20*

(c) శ్రీకృష్ణ – పాండవ సంభాషణలలో అభివ్యక్తములైన దూత యొక్క లక్షణాలను పరిశీలించండి. *10*

Q4. (a) రామాయణ రచనలో ప్రస్ఫుటించిన మొల్ల కవిత్వాదర్శాలను, మహిళా దృష్టికోణాన్ని సమీక్షించండి. *20*

(b) మీ దృష్టిలో దుష్యంతోపాఖ్యానము – శకుంతలో పాఖ్యానము అన్న శీర్షికలలో ఏది సమంజసమో కథాస్వరూపాన్ని బట్టి నిర్ణయించండి. *20*

(c) కళా పూర్ణోదయములో నాటకీయ కవిత్వతత్త్వవిచారం చేయండి. *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. (a) ఈ పద్యంలో ప్రతిపాదితమైన అర్థాన్ని వివరిస్తూ వర్తమాన సమాజ పరిస్థితులతో సరిపోల్చండి : *10*

నా జాతి పూర్వ ప్రథాజీవరహితమై
శక్తి నాడులయందు చచ్చిపోయి
నా మాతృభూమి తేజోమహశ్చ్యుతిని బ్ర
హ్మక్షత్త తేజంబు మంట గలిపి
నా మాతృభాష నానా దుష్టభాషల
యౌద్ధత్యమును తల నవధరించి
నా తల్లినేల నేనాటి వాచారముల్
పై మెరుంగులు చూచి బ్రమసిపోయి
ఏమి మిగిలిన దీనాటి కిట్లు పొంగు
లొలయు వర్షానదీ గభీరోధకముల
దైన్యగర్భ చారిత్రమల్ దక్క భిన్న
గిరిశిఖర దుర్గ పరిదీన గతి దక్క.

(b) భావకవిత్వంలోని శాఖలను నిర్వచించి ఈ క్రింది దృశ్యీకరణతో లక్షణ సమన్వయం చేయండి : *10*

ప్రాజ్య పీఠపురీ మహారాజ్య భాగ్య
లక్ష్మి కొలువు దీర్చు చిరత్న రత్న ఖచిత
భాసమాన కల్యాణ సింహాసనమ్ము;
అది వెలమ శౌర్యమూర్తి రణావనీ వి
హార విక్రమ కేళికానంతరమ్ము
శాంతి నుండు విలాస విశ్రామవేది;

Optional Province · optionalprovince.com

అది సభాసీన సకల బుధావతంస
ఘన కవీశాన విజ్ఞాన కాంతి మత్ప్ర
సన్న వీక్షణ స్నాపిత స్వర్ణపీఠి;
అది మహీపతి రామరాయావనీంద్ర
కరకమల వీజ్యమాన చామర సమీర
పులకిత భవన్మృదుశరీర భూషితంబు.

(c) ఈ క్రింది సన్నివేశంలో ఇమిడి ఉన్న కావ్యతాత్పర్యాన్ని వివరించండి : *10*

ఎటులనో తన చూపు లిటుత్రిప్పి కాటవే
ముని పైన ప్రసరించె రేడు
ఇంగితజ్ఞుడు చెప్పెనేదో ? రేని యెడంద
లో నిల్చె వర్ణములు మూడు.

రాజు పెదవుల మీద 'లకుమా' యనెడు అక్ష
రము లయత్నముగ నొల్కినవి
లకుమ చరణానద్ధరత్నకింకిణులు మె
ల్లగ 'ప్రభూ' యంచు పల్కినది.

రాణి అధరోష్ఠమ్ముపైన ఒక సోగవె
న్నెల తున్క జారిపోయినది
లకుమ ఓడ్యాణస్థ రత్న ముకురముల చం
ద్రిక తన ముఖమ్ము జూచినది.

Optional Province · optionalprovince.com

(d) ఈ గేయంలో కవి యెన్నుకొన్న అభ్యుదయ కవితా ప్రతీకల ఔచిత్యాన్ని వివరించండి : *10*

సిందూరం, రక్తచందనం
బంధూకం, సంధ్యారాగం
పులి చంపిన లేడి నెత్తురూ,
ఎగరేసిన ఎర్రని జెండా,
రుద్రాలిక నయన జ్వాలిక,
కలకత్తా కాళిక నాలిక
కావాలోయ్ నవకవనానికి.
రాబందుల రెక్కల చప్పుడు
పొగగొట్టపు భూంకారధ్వని,
అరణ్యమున హరీంద్ర గర్జన
పయోధర ప్రచండ ఘోషం
ఖడ్గ మృగోదగ్ర విరావం,
ఝంఝూనిల షడ్జధ్వానం
కావాలోయ్ నవకవనానికి.

(e) ఈ క్రింది పద్యయుగళంలో నిక్షిప్తమైన దళిత జీవిత సందేశాన్ని, శబ్దసంయోజనలో కవి తత్త్వదృష్టిని పరిశీలించండి : *10*

కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థలోలురు నా భుక్తి ననుభవింత్రు
కర్మ మననేమొ, దాని కీ కక్షయేమొ
యీశ్వరుని చేత ఋజువు చేయింపవమ్మ.

ఆలయంబున నీవు వ్రేలాడువేళ
శివుని చెవి నీకుఁ గొంత చేరువుగ నుండు
మౌని ఖగరాజ్ఞి ! పూజారి లేనివేళ
విన్నవింపుము నాదు జీవితచరిత్ర.

Optional Province · optionalprovince.com

Q6. (a) "మూడు దశాబ్దుల ఆంధ్ర జీవిత రేఖలు" శారద లేఖలలో ప్రతిబింబితమైన తీరును వివరించండి. *20*

(b) తెలుగులో అభ్యుదయ సాహిత్య వికాసానికి 'మహాప్రస్థానం' మార్గదర్శితను నిరూపించండి. *20*

(c) సుబ్బయ్య వ్యక్తిత్వంలోని క్రమపరిణామాన్ని రా.వి. శాస్త్రి శిల్పీకరించిన సంవిధానాన్ని గూర్చి వ్రాయండి. *10*

Q7. (a) 'కర్పూర వసంతరాయలు' కావ్యంలో వ్యక్తి స్వార్థము – దేశభక్తి అన్న భావనల నాటకీయ సంఘర్షణను విశ్లేషించండి. *20*

(b) 'ఎన్.జి.ఓ.' లో గోపి సంభాషణల ద్వారా ఆత్రేయ ఆశించిన ఆదర్శసమాజం తీరుతెన్నులను సమీక్షించండి. *20*

(c) 'గబ్బిలము' కావ్యముఖంగా జాఘవ ప్రవేశపెట్టిన పదబంధాలను, ప్రతీకలను పరిచయం చేయండి. *10*

Q8. (a) 'కృష్ణపక్షము' లోని ఆత్మా శ్రయ కవితారీతుల స్వరూప స్వభావాలను విశదీకరించండి. *20*

(b) ఆధునిక సామాజిక కాదర్శాలకు ప్రాతిపదికలుగా గురజాడ కథానికలను పరిశీలించండి. *20*

(c) ఆంధ్రుల ఒక నాటి వైభవాన్ని ఆగామి యుగాలకు స్ఫూర్తిదాయకంగా విశ్వనాథ మలిచిన తీరును అభివర్ణించండి. *10*

Optional Province · optionalprovince.com